
# నేరము - శిక్ష

## తిరుమలశ్రీ




కెవ్వున అరచి కళ్ళు తెరిచాడు. ముఖమంతా చెమటలు పట్టేశాయి. శరీరం కంపిస్తోంది.

హాల్లో డిమ్ లైట్ వెలుగు తోంది. హఠాత్తుగా గుర్తుకొచ్చింది. అది హాస్పిటల్ అని.

నా కేకకు కాబోలు తక్కిన పేషెంట్సంతా త్రుళ్ళిపడి లేచారు. డ్యూటీ నర్స్ కంగారుగా పరుగెత్తుకొచ్చింది.

నా దేహం ఇంకా వొణుకుతూనే వుంది. వెర్రిగా చూస్తున్నాను నర్స్ వంక.

దప్పికతో నాలుక పిడచకట్టుకుపోతోంది. గొంతు ఎండిపోతోంది. పెదాలు తడారి పోయాయి. మంచినీళ్ళు కావాలని చేత్తోనే సైగ చేశాను.

కూజా లోంచి నీరు తెచ్చి ఇచ్చింది నర్స్. చల్లటి నీరు గొంతుకలో జారగానే కొద్దిగా సేదదీరినట్లనిపించింది.

"ఏం జరిగింది? ఎందుకలా అరిచావ్? పీడకలేమైనా వచ్చిందా?" ప్రశ్నలు గుప్పించింది నర్స్.

జవాబివ్వలేదు నేను. బ్లాంక్‌గా ఆమె వదనంలోకి చూశాను. కాలు పట్టుకుని 'అబ్బా' అన్నాను బాధగా.

"నొప్పిగా వుందా?" అంటూ నా కుడి కాలిని సున్నితంగా సవరించింది నర్స్. మోకాలి కింద నుంచి మొండిగా వున్న కాలు బ్యాండేజ్‌తో బరువుగా వుంది. కానీ ఆమె చల్లని స్పర్శకు అనూహ్యమైన హాయి.

"కళ్ళు మూసుకుని పడుకో" అంటూ బ్లాంకెట్ కప్పేసి వెళ్ళిపోయిందామె.

వెళుతున్న నర్స్‌ని చూస్తుంటే, ఆమె వేసిన ప్రశ్న నన్ను నిలేసింది 'పీడ కల వచ్చిందా?'

పీడ కలా అది!? నో, నో.. పీడిస్తున్న యధార్థం! వీడకుండా, నీడలా వెంటాడుతున్న నగ్న సత్యం!

గుడ్డలు విప్పుకుని దిగంబరంగా కళ్ళ ముందు కరాళ నృత్యం చేస్తున్న... నిలువెల్లా దహించి వేస్తానంటూ భయపడుతున్న నిప్పు లాంటి నిజం!

తోటి పేషెంట్సు వింతగా నావంకే చూస్తుండడం గమనించి మెల్లగా కళ్ళు మూసు కున్నాను.

అంతే! కళ్ళ ముందు మళ్ళీ ప్రత్యక్షమైంది ఆ దృశ్యం. భయానకంగా వుంది. నాలుక బయటకు వచ్చి.. గుడ్లు పొడుచుకు వచ్చి.. వికృతంగా భయంకరంగా వుంది ఆ ముఖం! ఒకప్పటి సుందర వదనం! మిడిగుడ్లు నా వంకే సూటిగా చూస్తున్నాయి. ఆ నాలుక నన్ను వెక్కిరిస్తున్నట్లుంది. చెమటతో తడిసి ముద్దయిన ఆ వదనంలో భయము, ఆవేదన, ఆందోళనా కలగాపులగమై వికృతంగా బీభత్సంగా వుంది.

గాడ్! ఐ కాంట్ బేర్ దట్ సైట్. ఆ వదనం చూడలేను..

చటుక్కున కళ్ళు తెరిచాను. హృదయ స్పందన వేగం హెచ్చింది నాలో. గుండె దడ నా చెవులకు స్పష్టంగా వినిపిస్తోంది. శరీరం ఇంకా వొణుకుతూనే వుంది.

మిగతా పేషెంట్సు మళ్ళీ నిద్రలోకి జారినట్టున్నారు. నిశ్శబ్దంగా వుంది వార్డులో.

కలలో మెలసిన ఆ భయంకర దృశ్యాన్ని గూర్చి ఆలోచిస్తుంటే - తెరచివున్న కన్నులు గాజుకళ్ళలా. శూన్యంలోకి పరికిస్తూంటే.. ఆ శూన్యంలో ఏవేవో తరంగాలు జ్ఞాపకాల అలలు...

✲ ✲ ✲

"గుడ్మానింగ్ సార్!" అన్న తీయని స్వరం వింటూనే నాగస్వరం విన్న నాగుపాములా చదువుతున్న పుస్తకంలోంచి చివాలున తలెత్తాను.

ఎదురుగా - ప్రమద.. అందాల ప్రమద.

ఉజ్వలకాంతితో వికసిత వదనంతో సుమధుర హాసంతో.. సదా వెలుగులు విరజిమ్మే విజ్ఞాన ప్రమిద!

నా ఫేవరెట్ స్టూడెంటామె. పద్దెనిమిదేళ్ళుంటాయి. బిఎస్సీ ఫస్టియర్ చదువుతోంది. మూణ్ణెల్ల క్రితమే మరో ఊరి నుంచి మా కాలేజ్‌కి ట్రాన్స్‌ఫరయి వచ్చింది.

ప్రమద వచ్చినప్పటినుంచీ నాలో హఠాత్తుగా ఏదో మార్పు వచ్చింది. ఆ మార్పేమిటో నాకు తెలుస్తూనే వుంది. అయినా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు నేను.

ప్రమద ఫిజిక్స్‌లో ఆనర్స్ తీసుకుంది. ఫిజిక్స్ లెక్చరర్‌గా నేను ఆమెకు ప్రొక్టర్‌ని. అందుకే తరచు ఆ పిల్లతో మాట్లాడే అవకాశం కలిగేది నాకు.

ప్రమదది సహజ సౌందర్యం. స్టన్నింగ్ బ్యూటీ ఆమెది. అందుకే 'కాలేజ్ బ్యూటీ' అయింది.

ఆమె అందానికి దండాలు పడేసుకున్న ఎందరో స్టూడెంట్సు శాటలైట్సులా ఆమె చుట్టూ పరిభ్రమణ చేస్తూండేవారు.. అలాంటి ప్రమద నన్ను ఆకర్షించుకోవడంలో ఆశ్చర్యం లేదు. ఆశ్చర్యమల్లా నలభైయేళ్ళ అస్ఖలిత బ్రహ్మచారిని, ఆడవాళ్ళను ఏనాడూ అన్య దృష్టితో వీక్షించి ఎరుగనివాడని. విద్యార్థినులను స్వంతపిల్లల్లా చూసుకునేవాడినీ అయిన నేను ఆ పిల్ల అందానికి ఆకర్షింపబడడమే! ఉపాధ్యాయుడిగా నా అనుభవంలో ఎందరో అమ్మాయిలను చూశాను. కానీ, ప్రమదవంటి అమ్మాయి ఎప్పుడూ తారసపడలేదు.

ప్రమదది విచలితమైన అందం. తుషార బిందువులతో తడిసిన మల్లెమొగ్గలా మంచుతో కడిగిన మంచిముత్యంలా వెన్నెల్లో ముంచిన మంచిగంధపు బొమ్మలా జాలువారిన వెన్నెల కిరణంలా ఉంటుందామె. ఆమె గొంతు విప్పితే సప్తస్వరాలు మింగిన కోయిల స్వరంలా వీనులవిందుగా, పరవశనీయంగా ఉంటుంది.

'ఎ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జాయ్ ఫర్ ఎవర్!' ఏ అనుభవజ్ఞుడు అన్నాడో కానీ, అది అక్షరాలా నిజం అనిపించేది నాకు. ప్రమద కనిపిస్తే చాలు చిన్నపిల్లల్లా..ఐ మీన్, వయసులో ఉన్నవాడిలా.. నాడెందం పరవశంతో గెంతులువేసేది. ఆమె తలంపే చాలు నా మనసుకు ఆహ్లాదాన్ని కలిగించేది. నా వయసు నన్ను విడిచి పారిపోయేది. అహర్నిశలూ ఆ పిల్ల నాకళ్ళ ఎదుటే ఉండిపోతే బావుండునన్న భావన.. ఓ పిచ్చి తలంపు.. పేరాశా.. నన్ను పెనవేసుకునేవి. అప్పుడప్పుడూ నేను మందలించబోయినా, నా మనసు నా మాట వినిపించుకునేది కాదు. 'స్వరం ప్రమదే' అన్నట్టు నాకు ఎదురుతిరిగేది.

ఆమె నా చెంత నిలుచుని డౌట్సు అడుగుతూంటే నా హృదయం లయ తప్పేది. నా బుర్ర మొద్దుబారిపోయేది. ఆమె సుమకోమల శరీరం మీంచి వచ్చే పరిమళాలు నాకు పులకింతలు కలుగజేసేవి. ఒక్కోసారి ఆమెను గాఢంగా హృదయానికి హత్తుకోవాలన్న తపన ఆమెకు తెలియపరచాలన్న ఆరాటం. అతికష్టం మీద నా ఆవేశాన్ని అణచుకునేవాణ్ణి.

ఆ పిల్ల ఎవరు? నేనెవరు?? ఆమె ఎక్కడ? నేనెక్కడ?? ఏవిధంగా చూసినా ఆమె నాకు అందని ఫలం, ఆకాశ కుసుమం.. అని నాకు తెలుసు. అయినా, ఏమిటో ఆ పిచ్చి!? ఆ పిచ్చిని ఏమంటారో నాకు తెలియదు. దానికో పేరు పెట్టాలన్నా భయంగానే వుండేది.

చదువులో చురుకుదనం, ఆటపాటల్లో ముందంజ... ఆమె నన్ను మరింత ఆకట్టుకునేలా చేశాయి. ఓ విజ్ఞాన గని ఆమె! అందుకే గురువుగా కూడా ఆమెపట్ల అమితమైన అభిమానం ఏర్పరచుకున్నాను.

భౌతికశాస్త్ర బోధకుణ్ణి 'మ్యాటర్' గురించి ఉపన్యసించమంటే గంటల తరబడి అనర్గళంగా ఉపన్యసించగలను. కానీ, ప్రమదపట్ల నాకున్న ఆకర్షణకు, అనుభూతికి భాష్యం చెప్పమంటే ఏం చెప్పగలను? 'లవ్' అన్న పదానికి స్పెల్లింగ్ చెప్పగలనేమోగానీ, దాని పుట్టుక చెప్పమంటే ఏం చెప్పగలను?

అయితే 'నా వివాహానికి మీరు తప్పక రావాలి మాస్టారూ!' అంటూ ప్రమద తన పెళ్ళి శుభలేఖను తెచ్చి చేతిలో పెట్టేంతవరకూ తెలీలేదు నాకు ఆ పిల్లపట్ల నాకున్నది ప్రగాఢ ప్రేమ అని! ఆమెను దూరం చేసుకుని మనలేను నేను!!

✳ ✳ ✳

ఎప్పుడు నిద్ర పట్టిందో తెలీదు నాకు, ఉదయం వార్డులోని హడావుడితో మెలకువ వచ్చేసింది. అది ఆర్థోపెడిక్ వార్డు. అంతా కాలో, చేయో విరగ్గొట్టుకుని అక్కడికి వచ్చినవారే. కొందరు నాలా శాశ్వతంగా అవిటివారయినవారూ ఉన్నారు.


నైట్ డ్యూటీ నర్స్ వెళ్ళిపోయినట్టుంది. డే డ్యూటీ సిస్టర్ వచ్చి కాలకృత్యాలు తీర్చుకోవడంలో నాకు సాయం చేసింది.

ఆ వాతావరణం, పరిసరాలు, మందు వాసనలు... రెండు వారాల నుంచి అక్కడే ఉన్నా ఇంకా అలవాటు పడలేదు వాటికి. ఆ వార్డులో వున్న రోగుల్ని చూస్తుంటే... ఒక్కోసారి బాధ అవలోకిస్తూంటే... నా మనసంతా ఎలాగో అయిపోతుంది. ఆ సమయంలో నా పీడకల.. కలలాంటి ఆ పీడ కృత్యం.. మరిచిపోవాలని ప్రయత్నిస్తున్నా మరిచిపోలేని ఆ ఘోర సంఘటన.. జ్ఞాపకాల పొరలలో తాజాగా తారాడుతూనే ఉంటుంది.

నిద్రలేమివల్ల విశ్రాంతి కోసం రెప్ప మూశానో

## పింగాణీ పాత్రల జాగ్రత్త!

పింగాణీ పాత్రల వాడకం ఇటీవలి కాలంలో కొంచెం ఎక్కువైందనే చెప్పాలి. ఇందుకు కారణం చూడటానికి ఆకర్షణీయంగా ఉండటమే. వీటిని రోజూ వాడుకోవడం కాస్త విసుగును కలిగిస్తుంది. కాబట్టి సాధారణంగా పార్టీలు, ఫంక్షన్స్, ఇంటికి అతిథులు వచ్చినప్పుడు మాత్రమే వీటిని ఎక్కువగా ఉపయోగిస్తాము. పింగాణీ పాత్రలను శుభ్రం చేయడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలి. సరైన రీతిలో శుభ్రపరచకపోతే పాడయ్యే అవకాశం ఉంది. అందుకు కొన్ని టిప్స్!



* పింగాణీ పాత్రలను ఇంటిలోని ఇతర పాత్రలతో కలిపి ఉంచకూడదు. వీలైనంతవరకూ వీటిని ఉపయోగించిన కొద్ది సేపట్లోనే తోమాలి. ఒక వేళ అలా కుదరకపోతే కనీసం నీటిలో నానబెట్టి ఉంచాలి. లేకపోతే మరకలు పడతాయి.

* డిటర్జెంట్ పౌడర్‌ను నీటిలో నానబెట్టి ఆ నీటిలో మెత్తని బట్ట ముంచి పింగాణీ పాత్రలను తోమాలి. పీచుతో తోమితే గీతలు పడే అవకాశం ఉంది.

* పింగాణీ పాత్రలపై పడిన మరకలు పోవడానికి వెనిగర్, నిమ్మరసం, ఉప్పులను మాత్రమే వాడాలి.

* కప్పులు, పింగాణీ గిన్నెలు వంటి వాటిని టూత్ బ్రష్‌తో శుభ్రం చేయాలి.

* పింగాణీ పాత్రలలోని ఆహారపదార్థాల వాసన మాయం అవడానికి బేకింగ్ పౌడర్‌ను చల్లి శుభ్రం చేయాలి.

* పసుపు వేసిన పదార్థాలను ఎక్కువ సేపు పింగాణీ పాత్రల్లో ఉంచితే పాత్రలు పసుపు రంగులోకి మారతాయి. ❃

# కరుణామయుడు!!

పండువెన్నెల నిండుగా ప్రకాశించె
పశువుల పాకలో పండంటి బిడ్డ జన్మించె!
ఆకాశంలో ఓ కాంతిపుంజం ఉదయించగా
అహా వీక్షించిన దంపతుల కల ఫలించె!!
పల్లెవాసులు మెస్సీయప్రభువని గుర్తించగా
మహిమలెన్నో దీక్షగా మానవాళి
వీక్షించె!
పురజనులకు తన
దివ్యవాక్కును
వినిపించగా
క్రీస్తు ప్రభువును అందరూ
ఘనముగా కీర్తించె!!
మతాలు వేరైనా దైవం
ఒక్కడేనని బోధించగా
మమతానురాగాలను మనందరిలో కల్పించె...!
మానవత్వంలో దైవత్వాన్ని మనకు నిరూపించగా
మత ప్రచార వ్యాప్తికై ప్రభువు ముందు
నడిచె...!!
పవిత్ర మత గ్రంథ సూక్తులను ప్రవచించగా
నవ సమాజ స్థాపనకై విశేష కృషి కొనసాగించె...!
బాధలన్నిటినీ భరించి శిలువను అధిరోహించగా
పాప పంకిలమైన జగతికి
వెలుగును ప్రసాదించె...!!
పరితప్త హృదయులనందరినీ
దయతో క్షమించగా
'కరుణామయుడు'గా భక్తులను
కనికరించె...!
క్రీస్తు సంకీర్తనలతో దైవ సన్నిధి
ప్రతిధ్వనించగా
క్రిస్టమస్ పర్వదినాన పరస్పరాభి నందనలతో
పులకించె...!!



**- తంగెళ్ళ పాండురంగశర్మ**

లేదో వికాటాట్టహాసం చేస్తూ నా కట్టెదుట నిలిచింది ఆ ఘోర కలి!

✢ ✢ ✢

'ప్లీజ్! నన్ను అన్యాయం చెయ్యొద్దు.. దయచేసి నన్ను విడిచిపెట్టండి..' ప్రాధేయపడుతోందామె. విలపిస్తోంది. చేతులు జోడించి దణ్ణం పెడుతోంది. అయినా అతనిలోని దానవుడు అతని వివేకాన్ని చెంపపెట్టు పెట్టి పక్కకు నెట్టేశాడు. ఆమె అసహాయత తన బలాన్ని పెంచడంతో విజృంభించాడు. ఫలితంగా ఆమె దారుణంగా చెరచబడింది. ఆ కామ పిశాచితో కడకంటా పోరాడి అలసిపోయిన ఆమె పరాజితయై ప్రాణం లేనట్టు పడిపోయింది. చిరిగి పేలికలైన దుస్తులు, చెదిరిన బొట్టూ, పగిలిన గాజులు, రేగిన జుత్తు, ముఖంపైన గాట్లు అర్ధనగ్నంగా, నిర్జీవంగా పడి వుంది.

ఆమె వదనంలో విభ్రాంతి.. అపనమ్మకం.. ఆందోళన.. ఆవేదన.. అంతు లేని బాధ, అలసట.

✢ ✢ ✢

సిస్టర్ వచ్చి మందివ్వడం కోసం లేపడంతో నా కోడి కునుకు చెదిరిపోయింది. ఆ దృశ్యం కరిగిపోయింది.

నాకు టాబ్లెట్ ఇస్తూ, "ఎందుకలా వొణికిపోతున్నావ్? ఏమయింది?" అని సిస్టర్ అడిగేంతవరకు, నా శరీరం కంపిస్తోందన్న స్పృహ లేదు నాకు.

ఏమని చెప్పను ఆమెకు? జరిగిన ఘోరం గురించి చెప్పనా? అందుకు కారకులైన వారి గురించి చెప్పనా? కర్మసాక్షి కళ్ళయినా కప్పగలనేమోగాని, మనస్సాక్షిని మూసి ఉంచడం అసాధ్యమని చెప్పనా? ఏమని చెప్పను? ఎలా చెప్పను??

నా నుంచి బదులు లేకపోయేసరికి నా బ్లడ్ ప్రెషర్ పరీక్షించి నాలుగు స్వాంతన వచనాలు పలికి మరో బెడ్ దగ్గరకు వెళ్ళిపోయిందామె.

యాంత్రికంగా ఆమె వంకే చూస్తున్న నా కన్నుల ముందు ఆమె రూపం క్రమంగా మసకబారింది. ఆ స్థానంలో ప్రమద ప్రత్యక్షమయింది.

✢ ✢ ✢

"ఎందుకు మాస్టారూ పిలిచారట?" అంటూ స్టాఫ్ రూమ్‌లో నా ఎదుట నిలుచున్న ప్రమద వంక ఓ క్షణం నిశితంగా చూశాను. ఎందుకో ఆ రోజు నా కళ్ళకు మరింత అందంగా కనిపిస్తోందామె. పెళ్ళి నిశ్చయమయ్యాక ఆమె అందం ఇనుమడించిందనిపించింది.

నా చూపులకు ఇబ్బంది పడి కాబోలు, చిన్నగా దగ్గి, "పిలిచారట?" అంది.

ఔను, పిలిచాను. కానీ, ఎందుకో ఎలా చెప్పను? ఏదో ఉద్వేగంలో ఆమెకు నా మనసు విప్పి చెప్పేయాలన్న పిచ్చి ఆవేశంలో అనాలోచితంగా కబురుపెట్టానామెకు. తీరా వచ్చేసరికి ఏం చెప్పాలో తెలియడంలేదు.

నేను ఆమె గురువును. ఆమె నా శిష్యురాలు. మా ఇద్దరికీ వయసులో రెట్టింపు తేడా వుంది. నేనే పెళ్ళాడివుంటే నాకో కూతురు వుంటే ఆ పిల్లకు ఈమె వయసే వుండేదేమో! మా సంబంధాన్ని సమాజం హర్షించదు. సంఘం వొప్పుకోదు. అంతా నన్ను ఛీకొడతారు. ఆడపిల్లల్ని నా దగ్గర చదువుకు పంపడానికంతా భయపడతారు. నా ఉద్యోగం కూడా ఊడొచ్చును. అంతెందుకూ, అన్వేషణగా అంచెలంచెలుగా పెంచుకున్న మమత పేరు ఆ క్షణంలో కన్నీళ్లలో కలిసిపోతుంది. నా పరువు గంగలో మునిగిపోతుంది.

అందుకే, ఎందుకు పిలిచానో చెప్పలేదు ఆమెకు. ఇంకేదో మాట్లాడి పంపేశాను.

✢ ✢ ✢

"ఏంటి గురూ, ఎన్నిసార్లు పిలిచినా పలకవు. ఏ లోకంలో వున్నావేంటి?" అంటూ పక్క బెడ్ మీది పేషెంట్ అరవడంతో తేరుకుని ఇహలోకానికి వచ్చాను. "ఏమిటీ?" అన్నాను అన్యమనస్కంగా.

"నువ్వెప్పుడు చూసినా ఏదో ఆలోచిస్తూ మూడీగా కనిపిస్తావు. కళ్ళు తెరుచుకునే కలలు కంటున్నట్టుంటావు. నిద్రలో పీడకల వచ్చిందంటూ వెర్రికేకలు పెడతావు. అసలు నీ సంగతేమిటి గురూ?" అనడిగాడతను. అతను అక్కడికి వచ్చి రెండు రోజులే అయింది. అతని ఎడమచేతికి ఫ్రాక్చర్ అయింది.

జీవంలేని చిరునవ్వే జవాబు చేశాను. "మాట్లాడవేం గురూ? నీ కాలెలా విరిగింది? యాక్సిడెంటా?" అన్నాడతను అంతటితో విడిచిపెట్టకుండా.

నేను నోరు తెరవనవసరం లేకుండా అతనికి రెండో పక్కనున్న బెడ్‌మీది వ్యక్తి సమాధానమిచ్చాడు. "ఈయన సైన్స్ ప్రొఫెసర్. తన గర్ల్ స్టూడెంటునెవరో దారుణంగా రేప్‌చేసి చంపేశారు. ఆమె ప్రాణాలు కాపాడేందుకని ఆ దుండగుడితో ఈయన ప్రాణాలకు తెగించి పోరాడారట. ఆ సందర్భంలో కాలు కోల్పోయారు".

"ఆ దుర్మార్గుడు దొరికాడా?" కుతూహలంగా ప్రశ్నించాడు మొదటి పేషెంటు.

"ఆ, వాడికి ఉరిశిక్ష ఖాయమంటున్నారు. ఈయనకు ప్రభుత్వం రివార్డు కూడా ప్రకటించింది" చెప్పాడు రెండో పేషెంటు.

మౌనంగా ఉండిపోయాను నేను.

"వినడానికి ఇంటరెస్టింగ్‌గా వుంది. అసలేం జరిగిందో చెప్పు గురూ!" అన్నాడు మొదటి పేషెంటు నాతో.

ఏం జరిగిందంటే ఏం చెప్పను? అసలు ఆ దారుణాన్ని ఊహించుకుంటేనే భయానకంగా ఉంది.

✢ ✢ ✢

ఆమె సొమ్మసిల్లి పడిపోవడంతో ఎక్కడలేని భయమూ పట్టుకుందతనికి. తన చర్య ఎంత ఘోరమైనదో గ్రహింపుకు వచ్చింది. ఆమెకు తెలివి రాగానే జరుగబోయే ప్రమాదమూ తెలిసి వచ్చింది. అందుకే అతని చేతులు ఆమె గొంతు పట్టుకున్నాయి. ఆ క్షణంలో అతని వదనంలో పిశాచాలు నృత్యం చేశాయి. ముఖం కఠినమయింది. కన్నుల్లో క్రూరత్వం ప్రతిఫలించింది. అతని చేతులు ఆమె కంఠం మీద బిగుసుకున్నాయి.

అదే సమయంలో ఎక్కణ్ణుంచి వచ్చాడో ఓ




**"సినిమాల్లో ద్వంద్వార్థపు "డైలాగ్స్" దేనికి?**

ప్రక్కనున్న "శ్రీమతి"ని గిల్లడానికి!

✻ ✻ ✻

**వినాయకుడు "వాహనం"గా మూషికాన్నే ఎందుకెన్నుకున్నట్లు?**

"ఉండ్రాళ్ళు" మింగి, తన "బొజ్జ"కు కన్నం వెయ్యకుండా, తన కాళ్ళదగ్గరే పడి ఉంటుంది!

✻ ✻ ✻

**"దర్జా" వెళ్ళబోసే "స్త్రీ" ఎవరు?**

తన "వ్యానిటీ బ్యాగ్"ను కూడా "పనిమనిషి" చేత మోయించేది!

✻ ✻ ✻

**"కాపీ రచయితలు" తమకు "బహుమతి"గా ఏమిస్తే ఆనందిస్తారు?**

పదేళ్ళ నాటి పాత "పత్రికలు"!

✻ ✻ ✻

**"తాపీ మేస్త్రీ"కి ఆ "పేరు" ఎలా వచ్చింది?**

"తాపీ"గా కూర్చుని నెలల తరబడి చేస్తాడు గనుక!

✻ ✻ ✻

**"దేవుడు" ఎప్పుడు గుర్తుకొస్తాడు?**

నిండా మునిగినప్పుడు!

✻ ✻ ✻

**"పంచదార" వెయ్యకపోయినా "టీ" ఎప్పుడు బాగుంటుంది?**

ప్రియురాలు "ప్రేమ"తో అందించినప్పుడు!

✻ ✻ ✻

**"శ్రీమతి"కి గంపెడానందం ఎప్పుడు కలుగుతుంది?**

శ్రీవారిని "ముక్కు పుడక" అడిగితే "వడ్డాణం" చేయించినప్పుడు!

✻ ✻ ✻

**టీ.వి.లలో ప్రదర్శించే చిత్రాల "ప్రత్యేకత" ఏమిటి?**

"శత ప్రసారాలు" పూర్తి చేసుకోవడం!

✻ ✻ ✻

**"ఆడియో కంపెనీలు" "అటక" ఎప్పుడెక్కుతాయి?**

హీరో హీరోయిన్స్ సొంతంగా "పాటలు" పాడినప్పుడు! ✻

నడివయస్కుడు అక్కడికి పరుగెత్తుకొచ్చాడు. కళ్ళెదుటి దృశ్యం కుపితుణ్ణి చేసిందతన్ని.

"ఆగు!" అని అరుస్తూ, దుండగుడి పైకి లంఘించాడు. ఆమెను ఆ భల్లూకపు పట్టు నుంచి బలవంతంగా విడిపించాడు. అయితే అప్పటికే ఆలస్యమయిపోయింది. నిర్జీవంగా వాలిపోయిందామె. పట్టరాని ఆవేశంతో దుండగుడితో కలియబడ్డాడతను. ఇద్దరూ కిందా మీదా పడ్డారు. ఒకరినొకరు కొట్టుకున్నారు. చేరువలో నున్న కొండపైకి పరుగెత్తాడు దుండగుడు. వెంబడించాడతను. కొండపైన జరిగిన పోరాటంలో ఎత్తునుంచి కిందపడిపోయారిద్దరూ. ఒకరికి కాలు విరిగింది. మరొకరి చేతులకు అరదండాలు పడ్డాయి!.

✻ ✻ ✻

ఆ దృశ్యాలు తాజాగా మనోదర్పణం మీద దర్శనమివ్వడంతో ఎవరో నా గుండె పట్టి పిండుతున్నట్లు గిలగిలలాడిపోయాను. 'నో!' అని అరుస్తూ గట్టిగా తల విదిలించాను.

నా ప్రవర్తనకు భయపడినట్లున్నాడు, "సారీ గురూ! ఆ పీడ కలను గుర్తు చేసినట్లున్నాను, క్షమించు" అన్నాడు నా పక్క పేషెంటు.

నేనేమీ మాట్లాడలేదు. ముఖానికి పట్టిన చెమటను తుడుచుకుంటూ ఆలోచనలో పడిపోయాను. ప్రమద దుర్మరణం నగరంలో పెద్ద సంచలనం కలిగించింది. ఆమెను కాపాడబోయి కాలు పోగొట్టుకున్నానంటూ పురప్రజలు నన్ను హీరోని చేసేశారు. ప్రభుత్వం నాకు రివార్డు ప్రకటించింది. కానీ, ఎన్ని రివార్డులు, అవార్డులూ ప్రమదను తెచ్చిస్తాయి?! పెళ్ళికూతురు కావలసిన ప్రమద జీవితం అలా దారుణంగా అంతం కావడం అందరినీ కలచివేసింది. పల్లకీ ఎక్కవలసిన ప్రమద పాడె ఎక్కడం నన్ను విపరీతంగా క్రుంగదీసింది. నాకు మనశ్శాంతిని కరువుచేసింది. కాలు పోయినందుకు కాక, ప్రమదను పోగొట్టుకున్నందుకు నాలో నేనే కుళ్ళికుళ్ళి ఏడ్చాను. అనుక్షణమూ ఏడుస్తూనే ఉన్నాను. దాని ఫలితాన్ని ఎవరూ ఊహించని రీతిలో ప్రతిక్షణమూ అనుభవిస్తూనే వున్నాను.

✻ ✻ ✻

మూణ్ణెల్లకుగాని హాస్పిటల్ నుంచి బయట పడలేకపోయాను నేను. బయటపడేసరికి చెక్క కాలుకు తోడు పీనుగులా తయారయ్యాను. మానసిక రోగినయ్యాను. ప్రియ శిష్యురాలి మరణం పట్ల నా మనోవ్యథే అందుకు కారణమన్నారంతా. నేను అవుననలేదు, కాదనలేదు. ఆ మూణ్నెల్లూ నేననుభవించిన తీవ్రమైన వ్యథ, నరకమూ నోరువిప్పి ఎవరికీ చెప్పుకోలేదు. నేను డిశ్చార్జ్ అయి ఇంటికి రాగానే టౌన్ హాల్లో సన్మానసభ ఏర్పాటు చేయబడింది నాకు. ఆ సభలో రివార్డు అందజేయబడు తుందట.

మర్నాడు సన్మానం అనేసరికి ఆ రాత్రంతా నిద్రపట్టలేదు నాకు. 'నేను నిర్దోషిని. ఆ నేరం చేసింది నేను కాదు. మీరు పొరబడుతున్నారు. నన్ను వదిలెయ్యండి.. ప్లీజ్! నేను జైలుకెళ్తే నా కుటుంబం వీధినపడుతుంది. నా భార్యా పిల్లలూ అనాథలవుతారు' అరదండాలు తగిలిస్తూంటే, పోలీసులతో అతను ప్లీడ్ చేస్తున్న దృశ్యం ప్రాణం పోసుకుని నా కళ్ళెదుట డిస్కో చేస్తోంది. ఎంతో దీనాతిదీనంగా అతను అర్థిస్తుంటే ప్రాధేయపడుతూంటే కాళ్ళావేళ్ళా పడి బ్రతిమలాడుతుంటే పోలీసులు నిర్దయగా లాఠీలతో కొడుతూ వ్యాన్ ఎక్కిస్తున్నారతన్ని. ఎంతగానో మొత్తుకుంటున్నాడతను, నేరస్తుడు తాను కాదంటూ! కళ్ళనీళ్ళు పెట్టుకుని విలపిస్తున్నాడు. అతని పలుకులనెవరూ పట్టించుకోవడం లేదు. ఆ దృశ్యం పదేపదే



**ఇటీవల కుప్పంలో నాలుగు దక్షిణాది భాషా సాహితీవేత్తల, రచయితల రెండు రోజుల సదస్సు [illegible] యూనివర్సిటీ ఫ్యాకల్టీ హౌస్‌లో జరిగింది. "గ్రామీణ యువతకి అవసరమయ్యే సాహిత్యం" అనే అంశంపై కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ స్పాన్సర్ చేయగా ఫౌండేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్, చెన్నయ్ వారి నిర్వహణలో గ్రంథాలయోద్యమ నేత డాక్టర్ వెలగా వెంకటప్పయ్య (తెనాలి) గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో తెలుగులో పేపర్లు సమర్పించి పాల్గొన్న వక్తలు (వరుసగా డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ (నెల్లూరు), వలీ హుసేన్ (హైద్రాబాద్), సాహితీవేత్త జి. శుభాకరరావు (కర్నూలు), ప్రొ. శ్రీధర మూర్తి (బెంగుళూరు), ఎన్ హరికృష్ణ (అనంతపురం).**

గుర్తుకొస్తుంటే.. కన్నుల ముందు కాబరే చేస్తూంటే ఎలా నిద్రపడుతుంది నాకు!? అందుకే ఆ రాత్రి శివరాత్రి కాకపోయినా జాగరణ చేశాను.

* * *

టౌన్‌హాల్ జనంతో కిటకిటలాడుతోంది. మనిషి సాయంతో చెక్క కాలిని టకటకలా డించుకుంటూ స్టేజ్‌మీదికెక్కి కూర్చున్నాను. కొత్త అనుభవం అది.

రాత్రంతా ఉన్న టెన్షన్ అప్పుడు లేదు నాలో. బాహ్యంగా ప్రశాంతత కనిపిస్తున్నా నాలో కరుగుతున్న లావాగాని, రానున్న క్షణాలలో జరుగనున్న విశేషంగాని ఎవరూ ఎరుగరు!

ముఖ్య అతిథి, తదితర ప్రముఖులు ప్రమద హత్యకు గర్హిస్తూ, నన్ను ప్రశంసిస్తూ, ప్రసంగించారు. హంతకుడికి ఉరిశిక్ష పడి తీరాలన్నారు. ప్రమద అకాలమరణం పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.


చివరగా నాకు రివార్డ్ ప్రదానం.

కూర్చున్న చోటు నుంచి జాగ్రత్తగా లేచాను. సాయం రాబోయిన వారిని వారించి, కరతాళధ్వనుల మధ్య మెల్లగా మైక్ దగ్గరకు నడిచాను. సభలో నిశ్శబ్దత అలముకుంది.

ఓసారి సభికుల్ని కలయజూశాను. గొంతు సవరించుకుని నెమ్మదిగా ఆరంభించాను. "సభకు వందనాలు. రివార్డునందుకునే అర్హత మాట అటుంచి ముందుగా మూడు ముక్కలు మాట్లాడాలన్న తాపత్రయం... నన్ను ఈ మైక్ ముందుకు లాక్కొచ్చింది.." సభలో చప్పట్లు మ్రోగాయి.

కొన్ని సెకన్లు ఆగి మళ్ళీ అన్నాను "మనిషి నేరం చేయడానికి పలు కారణాలు.. నేరాలు కొందరు తెలిసి చేస్తారు, మరికొందరు తెలియక చేస్తారు. ఎలా చేసినా చట్టం దృష్టిలో నేరం నేరమే! అందుకు శిక్ష అనుభవించక తప్పదు. కొందరు చట్టం యొక్క దీర్ఘబాహువుల నుంచి తెలివిగా తప్పించుకోవాలని చూస్తారు. అవసరమైతే అందుకు ఇతరులను అందులో ఇరికించడానికూడా వెనుదీయరు.

కానీ, చట్టం నుంచి తప్పించుకోగలిగినా, ఒక అదృశ్య శక్తి నుంచి మాత్రం తప్పించుకోలేమన్న సత్యాన్ని గ్రహించలేరు. ఆ శక్తినే మనస్సాక్షి అంటాను నేను. నేరస్తుడు మానవసాక్షుల కళ్ళుగప్పినా, నోళ్ళు మూయగలిగినా మనస్సాక్షిని




మూసి ఉంచడం సాధ్యం కాదు! ఇది [illegible] సత్యం" ఆసక్తిగా ఆలకిస్తున్నారంతా.

"అనుక్షణమూ మనస్సాక్షి నిలదీస్తుంటే అపరాధ భావన మదిని కలిచి వేస్తుంటే నేరస్తుడు అనుభవించే మానసిక వ్యథ, నరకయాతన ఎటువంటిదో, ఎంత దుర్భరమో అనుభవిస్తే తప్పతెలీదు" చెప్పుకు పోయాను నేను. "ఆ అనుభవమే ప్రమద మరణం విషయంలో ఎవరికీ తెలీని ఆ రహస్యాన్ని బయటపెట్టేందుకు [illegible]." ఆ పలుకులు [illegible]

[illegible]

ఆమె నా [illegible] హృదయాన్ని తీవ్రంగా [illegible] ఆ ఆవేశంలో విచక్షణను కోల్పోయాను. [illegible] ప్రమదను రేప్ చేశాను. ఆమె [illegible] భయంతో గొంతు నులిమి చంపేశాను. అడ్డు తగలబోయిన వ్యక్తితో పోరాడి కాలు విరగ్గొట్టుకున్నాను" సభలో కలకలం. అయినా ఆగకుండా చెప్పుకుపోయాను.

"నా వయసు, వృత్తి, సమాజంలో నాకున్న పరపతి ఆటోమాటిక్‌గా నన్ను నిర్దోషిని చేశాయి. అమాయకుణ్ణి అపరాధిని చేశాయి. ఆ సంతోషం క్షణికమే అయింది నాకు. చట్టం కళ్ళు కప్పినా, మనస్సాక్షి నోరు మూయలేకపోయాను. అనుక్షణమూ నిలదీసే మనస్సాక్షిని సమాధాన పరచలేక, నేరాన్ని ఒప్పుకునే ధైర్యం చాలక ప్రతిక్షణమూ యమయాతన అనుభవించానంటే అతిశయోక్తి కాదు. మనస్సాక్షిని మూసి ఉంచాలన్న నా యత్నంలో చిత్తుగా ఓడిపోయాను.

ఈ నిజాన్ని ఇలా బహిరంగంగా ఒప్పుకునేందుకు నిశ్చయించుకునేంత వరకు నెమ్మది కలుగలేదు నాకు. ప్రమద మానభంగానికి, హత్యకూ దోషిగా ఖైదీగా ఉన్న నేను ఈ సన్మానానికి అర్హుడను కాను!" కన్ఫెషన్ పూర్తయ్యేసరికి నా మనసు తేలికపడింది. సిద్ధంగా వుంచుకున్న విషపు గుళికలు తీసి నోట్లో వేసుకున్నాను.

నిర్ఘాంతపోయిన సభ తేరుకునేసరికే నేలకు ఒరగసాగాను. ఆ క్షణంలో చచ్చిపోతున్నానన్న విచారం లేదు నాకు. ప్రమదను చేరుకోబోతున్నా నన్న ఆనందమే వుంది. ఆమెకు క్షమాపణ చెప్పుకునే అవకాశం లభిస్తోందన్న ఉత్సాహం వుంది. ❋